ప్రజాశక్తి

బుధవారం 12 ఫిబ్రవరి 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

దీపం జమ అంతంతే..!

◆ 3.55 లక్షల మందికి డబ్బులు పడుతున్నది లక్షలోపే ◆ గ్రీవెన్స్‌కు ఫిర్యాదుల వెల్లువ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'ఉచిత గ్యాస్' డబ్బులు పథకమైన 'దీపం' విశాఖ జిల్లాలో కొడిగట్టుకుపోతోంది. అధికార యంత్రాంగం చెబుతున్న లెక్కలకూ క్షేత్ర స్థాయిలో పరిస్థితులకూ ఎంతో తేడా కనిపిస్తోంది. 3 లక్షలా 55 వేలా 617 మంది దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుంటున్నా లక్ష మందికిలోపే డబ్బులు పడుతున్నట్టు తెలుస్తోంది. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు మాత్రం విడత విడతలుగా అందరికీ అందిపోతున్నట్లు వెల్లడిస్తున్నారు. దీపం లబ్ధిదారులు మాత్రం తమ బ్యాంకు అకౌంట్లలో డబ్బులు పడడం లేదంటూ విశాఖ కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్‌లో స్వయంగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేస్తున్నారు. వీరి సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. వందల సంఖ్యలో ఈ ఫిర్యాదులు ఉంటున్నా వారికి డబ్బులు అందుతున్నాయా ? లేదా ? అన్న విషయాన్ని యంత్రాంగం పరిశీలన చేయడం లేదు.

అసలేం జరుగుతోంది ?

దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నట్లు రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం గొప్పలు పోతోంది. విశాఖ జిల్లాలో 5.25 లక్షల తెల్లరేషన్ కార్డుదారులు ఉండగా 642 రేషన్ షాపుల ద్వారా సరుకులను వారు తీసుకుంటున్నారు. సుమారు 310 వాహనాల్లో ఈ సరుకులు ప్రజలకు అందుతున్నాయి. రేషన్ ద్వారా కేవలం బియ్యం, పంచదార మాత్రమే నెలనెలా వస్తున్నాయి. తెల్లరేషన్ కార్డుదారులందరికీ దీపం పథకం వర్తిస్తుందని ప్రభుత్వం తొలుత ప్రకటించగానే ఒక నెల అందకపోయినా తర్వాత నెలలోనైనా డబ్బులు పడతాయని రేషన్ కార్డుదారులు ఎదురుచూడసాగారు. గడిచిన ఆరు నెలల్లో విశాఖ జిల్లాలో 3 లక్షలా 55 వేల పైచిలుకు లబ్ధిదారులు గ్యాస్‌ను దీపం పథకం కోసం బుక్ చేసుకోగా వారిలో లక్ష మందికిలోపే దీపం అందుతోంది. ప్రభుత్వం మాత్రం తెల్లరేషన్ కార్డుదారులందరికీ దీపం అమలైపోతుందంటూ గొప్పలు చెప్పుకోవడం కనిపిస్తోంది. ఈ విషయంపై విశాఖ జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయ అధికారులను ప్రశ్నించగా చిన్న చిన్న లోపాలుండడం వల్ల, దరఖాస్తు చేసుకోవడంలో తేడాలు చోటుచేసుకోవడం వల్ల ఇంట్లో ఒకరికి తెలియకుండా మరొకరి ఖాతాల్లో డబ్బులు పడిపోతున్నాయని, అందువల్లే ఫిర్యాదులు వస్తున్నాయని చెబుతున్నారు. కానీ లక్షల సంఖ్యలోనే డబ్బులు పడని వారు జిల్లాలో ఉన్నారన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇటీవల వరకూ తమకు డబ్బులు ఖాతాల్లో పడడం లేదంటూ సుమారు 234 ఫిర్యాదులు ప్రజా గ్రీవెన్స్ సెల్‌కు వచ్చినట్లు సివిల్ సప్లయ్ అధికారులు 'ప్రజాశక్తి'కి తెలిపారు.

సూపర్ 6లో అమలౌతున్న పథకం ఇదే..

ఎన్నికల ముందు సూపర్ 6 పథకాలను ముఖ్యమంత్రి మిగతా 2లో..

అభ్యర్థుల నామినేషన్లను పరిశీలిస్తున్న ఆర్‌ఓ హరేంధిర ప్రసాద్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో..

అభ్యర్థులందరూ అర్హులే

10 మంది నామినేషన్లనూ ఆమోదించిన ఆర్‌ఓ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానంలో పోటీ చేసేందుకు నామినేషన్ వేసిన 10 మంది అభ్యర్థుల నామ పత్రాలూ ఆమోదం పొందాయి. ఎన్నికల అబ్జెర్వర్ ఎంఎం.నాయక్ ఆధ్వర్యంలో, అభ్యర్థుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి, విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ మంగళవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో పరిశీలన ప్రక్రియ నిర్వహించారు. అభ్యర్థులు సమర్పించిన అన్ని పత్రాలను సునిశితంగా పరిశీలించారు. పది మంది అభ్యర్థులూ మొత్తం 20 సెట్లు సమర్పించగా అందులో నాలుగు సెట్లు సరిగ్గా లేకపోవడంతో తిరస్కరణకు గురయ్యాయి. అయితే అభ్యర్థులు ప్రత్యామ్నాయ సెట్లు సమర్పించటంతో వాటిలో సరైన వాటిని రిటర్నింగ్ అధికారి పరిగణనలోకి తీసుకొని ఆమోదించారు. ప్రమాణాలకు మిగతా 2లో..

కనీస పెన్షన్ ఇవ్వాల్సిందే..

వార్త 2లో..

515 కేజీల గంజాయి స్వాధీనం

వార్త 5లో..

కౌలు రైతులకు రక్షణ కల్పించాలి

వార్త 5లో..

బంద్‌తో నిర్మానుష్యంగా మారిన పాడేరు రోడ్డు

ఏజెన్సీలో సర్వం బంద్!

అయ్యన్న వ్యాఖ్యలపై ఆగ్రహ జ్వాలలు

వార్తలు 8లో..

పకడ్బందీగా టెన్త్ పరీక్షలు

ఏర్పాట్లపై సమీక్షలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఓ సీతారామారావు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మార్చి 17 నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా ఇన్‌ఛార్జి రెవెన్యూ అధికారి సీతారామారావు ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం వహించి పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసి, పరీక్షల నిర్వహణకు అందరూ సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. మార్చి 17వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్, ప్రయివేటు, ఓపెన్ ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై డిఇఒతో కలిసి మంగళవారం కలెక్టరేట్ విసి హాలులో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాలు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.

134 కేంద్రాలు, 29,997 మంది విద్యార్థులు

సమీక్షలో భాగంగా డిఇఒ ఎన్.ప్రేమ్ కుమార్ పలు వివరాలను వెల్లడించారు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ ఒకటి వరకు 134 కేంద్రాల్లో జరిగే పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 28,523, ఓపెన్ విద్యార్థులు 1,404 కలిపి మొత్తం 29,997 మంది హాజరవుతున్నారన్నారు. వారిలో బాలలు 15,094 మంది కాగా, బాలికలు 13,429 మంది ఉన్నారని వివరించారు. రెగ్యులర్ విద్యార్థులకు రోజూ ఉదయం 9.30 గంటల నుంచి 12.45 గంటల వరకు, ఓపెన్ విద్యార్థులకు ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అలాగే మార్చి 3 నుంచి 15వ తేదీ వరకు ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు రోజూ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని వివరించారు. రెండు కేంద్రాల్లో జరిగే ప్రయోగ పరీక్షలకు 404 మంది, ఏడు కేంద్రాల్లో జరిగే థియరీ పరీక్షలకు 1,271 మంది హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న సీతారామారావు

మొదటి పేజీ తరువాయి..

దీపం జమ అంతంతే..!

చంద్రబాబు ప్రకటించాక అమలౌతున్న ఏకైక పథకం 'దీపం' మాత్రమే. తెల్లరేషన్ కార్డు ఉంటే చాలు ఈ పథకం కింద అకౌంట్లో డబ్బులు పడతాయని ప్రచారం చేశారు. తీరా అనేక మెలికలు పెట్టారు. కరెంటు బిల్లులు ఎక్కువ వచ్చినా, ఇళ్లు, ఇతర ఆస్తులు ఎక్కువ ఉన్నా దీపం అందకుండా నిబంధనలను ముందుకుతెచ్చారు. తెల్లరేషన్ కార్డుదారులందరికీ ఒకేసారి ఇవ్వడం ప్రభుత్వానికి కూడా భారమని, నెలనెలా సంఖ్య పెంచుకుంటూ వస్తామని కూటమి పార్టీలకు చెందిన నేతలు మరోవైపు చెబుతున్నారు. మొత్తానికి దీపం పథకం కింద తెల్లరేషన్ కార్డుదారులందరికీ బ్యాంకు ఖాతాల్లో డబ్బులు అందుతాయా ? అన్న ప్రశ్నకు వారి వద్ద సమాధానం ఉండడం లేదు.

అభ్యర్థులందరూ అర్హులే

అనుగుణంగా అందరి పత్రాలూ ఉండటంతో 10 మంది అభ్యర్థుల తాలూక నామినేషన్లను ఆమోదిస్తూ నిర్ణయం వెలువరించారు. ఆమోదించిన నామినేషన్లలో కోరెడ్ల విజయ గౌరి, పాకలపాటి రఘువర్మ, గాదె శ్రీనివాసులు నాయుడు, కోసూరు రాధాకృష్ణ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి, నూకల సూర్యప్రకాష్, రాయల సత్యనారాయణ, పోతల దుర్గారావు, పెద్దపెంకి శివప్రసాద్, సుంకర శ్రీనివాసరావుల నామినేషన్లు ఉన్నాయి. కాగా, నామినేషన్ల ఉపసంహరణకు గురువారం వరకు గడువు ఉంది. ఆరోజు పోటీలో ఎంతమంది ఉండేదీ స్పష్టంగా తెలియనుంది.

తుది జాబితా ప్రకారం 22,493 మంది ఓటర్లు

తుది విడత జాబితా ప్రకారం ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 22,493 మంది ఓటర్లు ఉన్నారని ఒక అభ్యర్థి అడిగిన ప్రశ్నకు బదులుగా రిటర్నింగ్ అధికారి హరేంధిర ప్రసాద్ తెలిపారు. తొలి విడత జాబితా ప్రకారం 21,555 మంది ఓటర్లు ఉండగా ఫిబ్రవరి 10వ తేదీ నాటికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తుది జాబితా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. కొత్తగా 938 మంది ఓటర్లు పెరిగారని వివరించారు. 13వ తేదీన సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ఉంటుందని, అదే రోజు సాయంత్రం 3.30 గంటలకు పోటీలో ఉండే అభ్యర్థులందరితో సమావేశం జరుగుతుందని, అందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో ఇన్‌ఛార్జి డిఆర్ఒ సీతారామారావు, ఎన్నికల సెల్ అధికారులు పాల్గొన్నారు.

క్యూబా సంఘీభావ కార్యక్రమంలో మాట్లాడుతున్న మణి

క్యూబాకు మద్దతుగా నిలవాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సోషలిస్ట్ రిపబ్లిక్ ఆఫ్ క్యూబాపై ఆంక్షలు విధించడం ద్వారా అమెరికా ఆర్థిక యుద్ధం చేస్తోందని, ఇటీవల బెదిరింపులను తీవ్రతరం చేసిందని, ఈ తరుణంలో భారత దేశంలోని శాంతికాముకులంతా క్యూబాకు మద్దతుగా నిలవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. అమెరికాకు వ్యతిరేకంగా తమ స్వరాన్ని వినిపించవలసిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే క్యూబాకు మద్దతుగా మంగళవారం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద కార్యక్రమం చేపట్టారు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పిఇసిహెచ్‌వి.సాగర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి, అష్రాఫ్, రామాంజనేయులు, శ్యామల, కృష్ణవేణి, శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా ఎన్ని ఆంక్షలు విధిస్తున్నా క్యూబా వాసులు అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారని గుర్తుచేశారు. అమెరికాకు లొంగబోమని తేల్చిచెప్పారన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో చాలా చిన్న దేశమైన క్యూబా మానవాళిని రక్షించడానికి చేసిన కృషిని వివరించారు. అటువంటి క్యూబాను ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసే దేశంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం దుర్మార్గమన్నారు.

జర్నలిస్టులకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు తగు ప్రాధాన్యం కల్పించే విధంగా నిధులు కేటాయించాలని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎపి ఎన్‌జిఒ హోమ్‌లో మంగళవారం నిర్వహించిన ఎపి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమ ముగింపులో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు, ఇళ్లు కేటాయించే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. కూటమి ప్రభుత్వం గతంలోనే అందుకు సంబంధించి హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా వినతులు అందజేశామన్నారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ, కార్యదర్శి జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ ఇవ్వాల్సిందే..

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల్లో పనిచేసి రిటైరైన కార్మికులకు కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలతో పాటు పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని డిఎ చెల్లించాలని డిమాండ్ చేస్తూ విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన మంగళవారం ధర్నా నిర్వహించారు. ఇపిఎస్ - 95 పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలంటూ మంగళవారం తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి మద్దతుగా విశాఖలో ఈ ధర్నా చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలంటూ మూడు రోజులపాటు ఢిల్లీలో నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. మంగళవారం జంతర్ మంతర్ వద్ద ధర్నా, బుధవారం జాతీయ స్థాయి సదస్సు, గురువారం అన్ని పార్టీల ఎంపీలకూ వినతిపత్రాల అందజేత కార్యక్రమాలు ఉంటాయన్నారు.

సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్ మాట్లాడుతూ కటాఫ్ డేట్ లేకుండా అందరికీ హయ్యర్ పెన్షన్ ఆప్షన్‌కు అవకాశమివ్వాలన్నారు. పెన్షనర్‌కు, జీవిత భాగస్వామికి సంపూర్ణ వైద్య సేవలు అందించాలన్నారు. హయ్యర్ పెన్షన్ ఆప్షన్ దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేసి అర్హులైన వారందరికీ గౌరవప్రదమైన జీవితం అందించాలన్నారు. ఇపిఎస్ - 95 పెన్షనర్లకు రైల్వే ప్రయాణ రాయితీని పునరుద్ధరించాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షులు దీనబంధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యువిఎస్ఎన్.వర్మ, నాయకులు ఎ.నారాయణరావు, నాయకులు వి.తులసీరామ్, కెఎం.కుమార్ మంగళం, పట్నాయక్, రాము, కె.వెంకటరమణరావు, వై.అప్పారావు, బాబాజీ, విజ్ఞానంద్ పాల్గొన్నారు.

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్న పెన్షనర్లు

'వ్యసనం' టీజర్, పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగరానికి చెందిన ప్రముఖ చలనచిత్ర ఛాయాగ్రహకుడు భీమిలి రమేష్ నిర్మాతగా అక్షరం రైటర్ ఆదినారాయణరావు (బాబా) దర్శకత్వంలో నిర్మించిన వ్యసనం చిత్రం టీజర్, పోస్టర్‌ను విశాఖపట్నం నగర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం ఉదయం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చిత్రం యువతకు మంచి సందేశాన్ని అందిస్తుందని, ఇటువంటి చిత్రాలను యువ దర్శకులు మరిన్ని నిర్మించాలని అన్నారు.

ఈ చిత్రంతో హీరోగా పరిచయమవుతున్న లవ్ కిషన్ నటన బాగుందని, అతను మరిన్ని చిత్రాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నటులు రవితేజ, టీవీ.రమణమూర్తి, ఎడిటర్ గీతా మోహన్, ప్రొడక్షన్ బాధ్యులు కె.శంకర్, సాయి ప్రీతం పాల్గొన్నారు

'ఉక్కు' ప్రైవేటీకరణ కుట్రలను తిప్పికొడతాం

ప్రజాశక్తి - ఉక్కునగరం : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేసేందుకు జరుగుతున్న కుట్రలను పోరాటాలతో తిప్పికొడతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1461వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎఐటియుసి కార్యకర్తలు, స్టీల్‌ప్లాంట్‌లోని పలు విభాగాల కార్మికులు కూర్చున్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 391 / 2024

బిట్వీన్:
మజ్జి అర్జున . . . వాది
అండ్:
చదరం మహాలక్ష్మినాయుడు . . . ప్రతివాది

సమను

టు:
చదరం మహాలక్ష్మినాయుడు,
తండ్రి (లేటు) కన్నయ్యనాయుడు,
హిందూ, వయస్సు సుమారు 58 సం॥లు
వ్యాపారం, నివాసం 15-190,
వాటర్‌హౌస్ దగ్గర, తుమ్మపాల విలేజ్
అనకాపల్లి మండలం, అనకాపల్లి జిల్లా.

పైనెంబరు దావాలో శ్రీకోర్టు వారు పంపిన సమన్లు మీరు అందుకోనందున పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తే:25-2-2025దీకి** వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు **ఉదయం 10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేక మీ తరపున లాయరు గారు గానిపైకోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీ పరోక్షమందు పై దావాను తీర్మాణించ బడునని ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది.

జి.నాగేశ్వరరావు
అడ్వకేట్, అనకాపల్లి.

IN THE HONOURABLE COURT OF THE IInd ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S 315/2024

Between:
Smt. Polavarapu Nagaraja Kumari .... Plaintiff
And:
M/s Skylander infrastructure and projects
Rep. by its Managing Partner
Sri. Alugolu Srinivasa Rao and 8 others . . . Defendants.

NOTICE

To
Defendant No. 4:
Sri. Reddypalli Manikyala Rao,
S/o Not known
C/o Thammana Sankara Rao,
R/o D.No. 58-13-18/17,
Block No. C, Flat No. 501,
Vasavi Towers, Gowrinagar,
N.A.D, Visakhapatnam District.

Please take notice that the above O.S 315/2024 stands posted to **13-03-2025** for your appearance by yourself in person or through an advocate. You shall therefore, appear before this Honorable Court on that day at **10.30 AM.**
By order of Court

B. KOTESWARA RAO
& T. RAMANA MURTHY,
Advocates,
Visakhapatnam.
Mobile No. 9440327051.

IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT VISAKHAPATNAM
O.S.106/2024

Between:
M/s. Beach Farm Private Limited,
(Formerly Bijam Private Limited)
a Company incorporated under Companies Act, 1956, having registered office at Hyderabad ...Plaintiff
And:
Palla Suryaprakash (died) and others ...Defendants

SUMMONS

To,
D-17: **Smt. Palla Mahalakshmi,**
W/o. Palla Surya Prakash (late),
Aged 66 years, R/at D.No. 14-11-7/A,
Ramjogipeta, Maharanipeta,
Visakhapatnam-02
D-18: Smt. Palla Padmavathi,
W/o. Palla Surya Prakash (late),
Aged 56 years, R/at D.No. 14-11-7/A,
Ramjogipeta, Maharanipeta,
Visakhapatnam-02
D-19: Smt. Ganta Anuradha,
D/o. Palla Surya Prakash (late),
Aged 36 years, R/at D.No. 14-11-7/A,
Ramjogipeta, Maharanipeta,
Visakhapatnam-02
D-20: Sri Palla Venkata Kiran Kumar,
S/o. Palla Surya Prakash(late),
aged 37 years, R/at D.No.14-11-7/A,
Ramjogipeta, Maharanipeta,
Visakhapatnam-02
D-21: Sri Palla Ashok Kumar,
S/o. Palla Surya Prakash (late),
Aged 35 years, R/at D.No. 14-11-7/A,
Ramjogipeta, Maharanipeta,
Visakhapatnam-02
D-22: Sri Palla Kishore Kumar,
S/o. Palla Surya Prakash (late),
aged 33 years, R/at D.No.14-11-7/A,
Ramjogipeta, Maharanipeta,
Visakhapatnam-02.

Please take notice that the above named plaintiff filed the above suit against you for permanent injunction restraining you, your agents from interfering with the plaintiff's peaceful possession and enjoyment of the plaint schedule property and for other reliefs. The suit stands posted to **25-03-2025** for your appearance either in person or through an Advocate on the above said date at **10:30 a.m** along with relevant documents failing which the matter will be decided in your absence by the Hon'ble Court.
(By Order of the Hon'ble Court)

S. ARUN DEV
K.RAJA GOPALA RAO
Advocates, Visakhapatnam.

స్థిరాస్థి వేలం ప్రకటన
IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE AT NARSIPATNAM (SENIOR DIVISION)
E.P.No.12/2024 O.S.No. 6/2017

Between:
Kaisarla Chitti Babu . . . DHr/Plaintiff
And:
Vajrapu Kalyanam . . . JDr/Defendant

యిందుమూలంగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా పై నెంబరు అమలులో డిక్రీ బాకీ రాబట్టు నిమిత్తం జడ్జిమెంట్ డెటార్స్ యొక్క ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్థి పై కోర్టు వారు **తేది:27-02-2025న ఉదయం 10.30 గంటలకు లగాయతు సాయంత్రం 5.00 గంటల** మధ్య సమయములో వేలం వేయుదురు. కనుక వేలంలో పాల్గొనదలచిన వారు పై తేదీన పై కోర్టు వారి ఎదుట హాజరుకాగలరు.

SCHEDULE

(విశాఖ జిల్లా) ప్రస్తుతం అనకాపల్లి జిల్లా నర్సీపట్నం సబ్ డివిజన్ రోలుగుంట మండలం, కోమరవోలు గ్రామం మరియు పంచాయితీ, జిరాయితీ Dry Land A.C.No. 1.66 Cents S.No. 340, 346/5, 346/5, 355/2, 344 is where in Dry Land having boundaries Follows

ITEM No.1 Jeroity Dry Land Situated in S.No. 340 in an Bounded Extent of A.C. 0.12 Cents (Hec 0.48) Wet Land bounded below:
East :Channal (Paramboke Channal)
South : Land of Chinthala Demudu
West : Panta Kaluva (Irrigation Canal)
North : Land of Uggina Nooka Raju

Item No.2 : Wet Land in an Extent of 0.A.C. 0.88 Cents (Hec 0.356) Constisting two bits as bounded Below
1st Bit : An Extent of S.No. 346/5 A.C. 0.27 Cents Bounded by wet land
East : Channal
South : Land of Samireddy Rama Murthy
West : Panta Kaluva (Irrigation Canal)
North : Land of Pothala Sanni Babu and others
2nd Bit : Bounded by : (West Land)
An Extent of S.No. 346/5 A.C. 0.61 Cents
East : Channal
South : Land of Pothala Raju Babu
West : Panta Kaluva (Irrigation Canal)
North: Land of Samireddy Rama murthy

Item No. 3 : Jerothi Land situated in S.No. 355/2 an extent of A.C. 0.20 Cents (Hec 0.080)
Bounded by : (Wet Land)
East : Land of Bhusala Sri Rama Murthy
South : Land of Lakka Raju Appala Naidu
West : Panta Kaluva (Irrigation Canal)
North : Land of Matta Raju Naidu.

Item No. 4 : (Bounded by)
Jerothi Land situated in S.No. 344 in an extent of A.C. 0.46 Cents (Hec 0.184) (Wet Land)
Bounded by:
East : Land of Mindi Appala Konda
South : Land of Pothala Raju Babu
West : Panta Kaluva (Irrigation Canal)
North : Land of Samireddy Krishna Murthy

D.Hr Value : 5,00,000/-
Market Value : 10,95,600/-
Ameen Value : 43,00,000/-

R.APPA RAO, Advocate for D.Hr
5th Ward, Velama Vedhi
Narsipatnam Municipality
Cell : 9849830515

హైస్కూల్ ప్రహరీ శిథిలం

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి -ఆనందపురం

ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ ప్రహరీ గత వర్షాకాలంలో శిథిలమై పడిపోయింది. అప్పట్లో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాఠశాలను పరిశీలించి మరమ్మత్తులు చేస్తామని హామీ ఇచ్చారు. నేటికీ మరమ్మత్తులు చేపట్టలేదు సరికదా, శిథిలాలను కూడా తొలగించలేదు. ప్రహరీ లేకపోవడంతో రాత్రి వేళ హైస్కూల్‌లోకి ఇతరులు ప్రవేశిస్తున్నారు. హైస్కూల్ ప్రహరీ పక్కన ఉన్న ఇళ్లల్లోకి రాత్రి వేళల్లో విష సర్పాలు వస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. శిథిలాలు తొలగించకపోవడంతో వర్షపు నీరు పోవడానికి వీలు లేకుండా పోయింది. దీని కోసం హైస్కూలు మైదానం తూర్పు పక్కన పెద్ద కాలువను తీసి నీరు పోవడానికి తాత్కాలిక కాలువ ఏర్పాటుచేశారు. వర్షం పడితే తాత్కాలిక కాలువ ద్వారా నీరు పోతున్నప్పటికీ ఆ మైదానం కోతకు గురవుతోంది. అధికారులు పరిశీలించి ప్రహరీ పునర్నిర్మించి, వర్షపు నీరు పోవడానికి సరైన మార్గాన్ని ఏర్పాటు చేయాలని, రోడ్డు, క్రీడా మైదానం కోతకు గురికాకుండా పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

శిథిలమై ఉన్న ప్రహరీ

నేరాలు ఘోరాలు

కారు ఢీకొని సైక్లిస్టు దుర్మరణం

ప్రజాశక్తి -గాజువాక : శీలానగర్ - పోర్టు రోడ్డులో సైకిల్‌పై ప్రయాణిస్తున్న ఎం.నరసింహారావు (56)ను కారు ఢీకొట్టింది. దీంతో ఆయన తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పాత గాజువాకకు చెందిన నరసింహారావు సైకిల్‌పై టీ వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గాజువాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

భయపెట్టి దోపిడీ

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం రఘు కళాశాల సమీపంలో సోమవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో దారి దోపిడీ జరిగింది. అటుగా నడుస్తూ వెళ్తున్న చిప్పాడ దివీస్‌లో ఫిట్టర్‌గా పని చేస్తున్న శ్రీకాకుళం జిల్లా రాజాం ప్రాంతానికి చెందిన లీలా వరప్రసాద్, అతని ఇద్దరు స్నేహితులను గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్‌పై వచ్చి బెదిరించి రూ.1000 లాక్కున్నారు. ముగ్గురిలో ఒకరిని బెదిరించి మరో రూ.5 వేలు తేవాలని బెదిరించారు. అలాగే అని చెప్పి వారి బారి నుంచి ముగ్గురూ తప్పించుకుని బయట పడ్డారు. బాధితులు మంగళవారం స్థానిక నేర విభాగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సూర్యప్రకాశరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరుగులో బంగారు పతకాలు

ప్రజాశక్తి- పద్మనాభం : ఆంధ్రప్రదేశ్ 43వ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన కొండమాని రాంబాబు బంగారు పతకాలు సాధించారు. ఏపిఎస్ఆర్‌టిసిలో కండక్టర్ ఉద్యోగం చేస్తూ అనంతపురం జిల్లాలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు జరిగిన ఆంధ్రప్రదేశ్ మాస్టర్ అథ్లెటిక్ పోటీలలో పాల్గొని 100 మీటర్లు, 200మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెంలో 3 బంగారు పతకాలు గెలిపొందారు.

పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎస్‌విఎల్‌ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్, కామర్స్ అధ్యాపకులు సి.హెచ్.విష్ణుమూర్తి రచించిన 'ఉమెన్ ఎంపవర్‌మెంట్ త్రూ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్' పుస్తకాన్ని ప్రిన్సిపల్ ఆర్.మంజుల మంగళవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా యునాని దినోత్సవం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలోని యునాని డిస్పెన్సరీలో మంగళవారం యునాని దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.ఫణికుమార్, యునాని వైద్యులు బి.ప్రతిభ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా యునాని మెడిసిన్‌ను కనుగొన్న హకీమ్ అజమాల్‌ఖాన్ 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. కేక్ కట్ చేసి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మహిళలంతా వైద్య రంగంలోకి రావాలని, ప్రజలకు వైద్య సేవలు అందించాలని హకీమ్ అజమాల్‌ఖాన్ బలంగా కోరుకున్నారని డాక్టర్ ప్రతిభ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సెలర్ రావి వెంకటరాజు, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

ప్రజాశక్తి -భీమునిపట్నం : పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితురాలికి ఆర్‌టిసి డ్రైవర్ బొట్ట శ్రీనివాసరావు అందజేశారు. స్థానిక ప్రభుత్వ డైట్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఎం.మహాలక్ష్మి విశాఖ నుంచి భీమిలికి 999 ఆర్‌టిసి సిటీ బస్సులో వెళ్తూ మొబైల్ ఫోన్‌ను మర్చిపోయి భీమిలి పాత బస్టాండ్ వద్ద దిగిపోయారు. ఆ మొబైల్ ఫోన్ బస్సులోనే వేరొకరు తీయడాన్ని గమనించిన బస్సు డ్రైవర్ శ్రీనివాసరావు అతని నుంచి తీసుకుని భద్రపరిచారు. మొబైల్ ఫోన్‌ను మహాలక్ష్మికి బస్సు డ్రైవర్ అందజేశారు.

నైతిక విలువలతో కూడిన విద్యనందించాలి

శ్రీముద్ర స్కూల్ ప్రారంభంలో ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి-ఆనందపురం : పిల్లల భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని, క్రమశిక్షణతో పాటు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. మండల కేంద్రమైన ఆనందపురంలో శ్రీముద్ర స్కూల్‌ను ఆయన ప్రారంభించారు. ముందుగా పాఠశాల ఆవరణలో శ్రీ సరస్వతి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, యువత స్వయం శక్తితో ఎదగాలన్నారు. శ్రీముద్ర స్కూల్ చైర్మన్ కుప్ప లహరి, డైరెక్టర్లు కాకర సురేష్‌కుమార్, పల్లి వీరాస్వామి పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకర వెంకటరమణ, ఐటీబీపి సెకండ్ ఇన్ కమాండ్ సూరజ్ ప్రకాష్ జోషి, భీమిలి నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఇన్‌ఛార్జులు కోరాడ రాజబాబు, డాక్టర్ సందీప్ పంచకర్ల, కంటుభుక్త రామానాయుడు, ఆనందపురం, భీమిలి జడ్‌పిటిసిలు కోరాడ వెంకట్రావు, గాడు వెంకటప్పడు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బంటుపల్లి మణి శంకర్ నాయుడు, స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు కొట్యాడ రమాదేవి, రెడ్డిబాబు, బంటుపల్లి అప్పలస్వామి, సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీముద్ర స్కూల్ ప్రారంభంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

అవంతి విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి

ప్రజాశక్తి -తగరపువలస : విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో 'జాతీయ స్థాయి హ్యాక్థాన్ ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్' అంశంపై ఇటీవల నిర్వహించిన సాంకేతిక నైపుణ్య ప్రదర్శనలో తమ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచినట్లు స్థానిక అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళ వారం కళాశాలలో ముత్తంశెట్టి అభినందించారు. వివిధ కళాశాలల నుంచి సుమారు 1600 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొనగా, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ఆన్ కంప్యూటర్ విజన్ ఆధారిత రోబో నమూనాను ప్రదర్శించిన తమ కళాశాల విద్యార్థులు నిర్వాహకుల నుంచి ప్రథమ బహుమతి పొందినట్లు తెలిపారు. ఇదే మాదిరిగా మరిన్ని గొప్ప విజయాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులను అభినందించిన వారిలో ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పాటు ప్రిన్సిపల్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతి శ్రీలక్ష్మి ఉన్నారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

ప్రజాశక్తి -ఆనందపురం : ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని ప్రముఖ యోగా గురువు జూడే గంగాధరరావు పేర్కొన్నారు. మండలంలోని గంభీరం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు యోగా తరగతి నిర్వహించారు. జూడే గంగాధరరావు విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. ప్రాణాయామం, యోగాసనాలు వేయడం వల్ల విద్యార్థులు రోజంతా ఉల్లాసంగా ఉంటారని, శారీరక మానసిక ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ట్రైనీ ఉపాధ్యాయులు ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ప్రధానోపాధ్యాయుడు యువివి.ప్రసాద్ మాట్లాడుతూ, యోగా వల్ల ఎటువంటి శారీరక రుగ్మతలు లేకుండా ఎక్కువకాలం ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. ప్రతిరోజూ విద్యార్థులంతా యోగా, ధ్యానం మంచిదని చెప్పారు. అనంతరం యోగా గురువుని పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో 'లెట్ అజ్ డు సైన్స్'

ప్రజాశక్తి-మధురవాడ : విద్యార్థుల్లో నూతన ఆలోచనలను రేకెత్తించే విధంగా సైన్స్ ప్రయోగాలను ప్రభుత్వ పాఠశాలల్లో ఆసక్తికరంగా చేసి చూపించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 'లెట్ అజ్ డు సైన్స్' పేరిట ప్రత్యేక ప్రాజెక్టును అమలు చేస్తోంది. భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం (డిఎస్‌టి) నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజి కమ్యూనికేషన్ (ఎన్‌సిఎస్‌టిసి) సహకారంతో జిల్లా విద్యాశాఖతో కలిసి ఆనందపురం, నరవ, చంద్రంపాలెం, చింతల అగ్రహారం, పెందుర్తి తదితర ప్రాంతాలలో గల జిల్లా పరిషత్ పాఠశాలలలో వివిధ కార్యక్రమాలను చేపట్టినట్లు గీతం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ బి.స్పందన తెలిపారు. అమెతో పాటు గీతం ఇంజినీరింగ్, సైన్స్ కళాశాలలకు చెందిన డాక్టర్ వివికె.లక్ష్మి, డాక్టర్ కె.నవీన్‌కుమార్, డాక్టర్ కె.ఆదర్శకుమార్, డాక్టర్ పి.కనకరాజు విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర విశేషాలను వివరిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా పాఠశాల విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంచడానికి గీతం ప్రొఫెసర్లు సరికొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. ఇళ్లలో ఉపయోగించే మిక్సర్, వాషింగ్ మిషన్, ఫ్యాన్, హీటర్, క్యాలికులేటర్ ఎలా పనిచేస్తాయో వాటి వెనక ఉపయోగించే శాస్త్ర విజ్ఞానం వివరిస్తూ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. నిత్య జీవితంలో రక్తం నమూనాలను పరిశీలించడం, వివిధ రకాల పరీక్షలు, వ్యాధి నిర్ధారణ వంటి అంశాలను తెలియజేస్తున్నారు. వీటితో పాటు సూర్య గ్రహణం, చంద్రగ్రహణం ఏర్పడే విధానం వంటి అంశాలతో పాటు నూతన సంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్‌లు ఎగిరే సాంకేతికత, రోబోలు పనిచేసే తీరు వంటివి వివరిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో గీతం ఇంజినీరింగ్, సైన్స్ విభాగాల ప్రొఫెసర్లతో పాటు సైన్స్ ఎడ్యుకేటర్లను, పిజి విద్యను అభ్యసిస్తున్న గీతం విద్యార్థులను భాగస్వామ్యులను చేశారు.

జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో తల్లీ కూతురు ప్రతిభ

ప్రజాశక్తి -భీమునిపట్నం : అనంతపురంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరిగిన జాతీయ స్థాయి ఆంధ్రప్రదేశ్ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో భీమిలికి చెందిన లావణ్య, ఆమె కూతురు అపర్ణ అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. కందుకూరు లావణ్య 60 ఏళ్ల పైబడి మహిళా విభాగంలో 200 మీటర్ల పరుగు పోటీల్లో ప్రథమ బహుమతి, 800 మీటర్ల పరుగు పోటీల్లో రెండో బహుమతి, 100 మీటర్ల పరుగు పోటీల్లో మూడో బహుమతి గెలుచుకున్నారు.

లావణ్య కుమార్తె రేపాక అపర్ణ 35 ఏళ్ల పైబడి మహిళా విభాగంలో 5 కిలోమీటర్ల పరుగు పోటీలో మొదటి బహుమతి, 100 మీటర్ల పరుగు పోటీల్లో రెండో బహుమతి, షాట్ పుట్ లో మూడో బహుమతి గెలుచుకున్నారు. ఈ ఏడాది మార్చి 4 నుంచి 9వ తేదీ వరకు బెంగళూర్‌లో జరుగనున్న 45వ జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో వీరిరువురూ పాల్గొనున్నారు. వీరిద్దరినీ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు జి.లక్ష్మీపతి రాజు, ప్రధాన కార్యదర్శి ఎస్.రాంప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.సుధాకర్‌బాబు అభినందించారు.

పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ ఆపాలని, సొంత నిధులతో అభివృద్ధి చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్ డిమాండ్‌చేశారు. పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఆసుపత్రి వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 134వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలనుద్దేశించి జగన్ మాట్లాడుతూ, పోర్టు గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ 150 పడకల సామర్థ్యంతో నిర్మించి ప్రస్తుతం 80 పడకలతో సమర్ధవంతంగా పోర్టు అండ్ డాక్ అధికారులకు, ఉద్యోగులకు, కార్మికులకు, రిటైర్ అయిన కార్మికులకు, ఫ్యామిలీ పెన్షనర్లకు, పూల్ కళాశీలకు, సి హెచ్‌ఐడి క్యాజువల్ కార్మికులకు సిఐఎస్‌ఎఫ్ ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు దశాబ్దాల తరబడి సేవలందిస్తోందని తెలిపారు. అటువంటి హాస్పిటల్‌ను పిపిపి పద్ధతిలో మల్టీ డిసిప్లెనరీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా 300 పడకలతో ప్రైవేటు వారికి ఇచ్చేయాలనే నిర్ణయం దుర్మార్గమన్నారు. ఈ నిర్ణయాన్ని సిఐటియు వ్యతిరేకిస్తోందని తెలిపారు. పోర్టు హాస్పిటల్ ప్రయివేటీకరణ జరిగితే సుమారు 40 వేల మంది ఆరోగ్య భద్రతను ప్రయివేటు వారి చేతుల్లో పెట్టడమే అవుతుందన్నారు. పోర్టుల్లో పిపిపి/బిఒటి విధానాలు విఫలమయ్యాయని గతంలో స్వయంగా 'కాగ్' (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) మొట్టికాయలు వేసిన విషయాన్ని గుర్తుచేశారు. నిరంతరం లాభాలతో నడుస్తున్న విశాఖ పోర్టు సొంత నిధులతోనే పోర్టు ఆసుపత్రిని మల్టీ-సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని డిమాండ్‌చేశారు. స్పెషలిస్ట్ డాక్టర్లను, ల్యాబ్‌లను, స్పెషలైజ్డ్ స్టాఫ్‌ను నియమించి, నాణ్యమైన మందులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, అధ్యక్షులు జె.సత్యనారాయణ, రామలింగేశ్వరరావు, మూర్తి, సిహెచ్‌వివిఎస్.రెడ్డి, నరసింహ రాఘవులు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పోర్టు హాస్పిటల్ వద్ద నిరసన తెలుపుతున్న పోర్టు కార్మికులు

అథ్లెటిక్స్‌లో శైలజ ప్రతిభ

ప్రజాశక్తి-సీతమ్మధార: విజయవాడలో ఈ నెల 8, 9 తేదీలలో చాంప్స్ స్పోర్ట్స్ అండ్ న్యూట్రిషన్ నిర్వహించిన అండర్ 18 అథ్లెటిక్స్ ఓపెన్ స్టేట్ మీట్ అయిన స్ప్రింట్స్ మానియా-2025లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల ఎంపిసి ప్రథమ సంవత్సరం విద్యార్థిని బి.శైలజ అత్యంత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకాలతో మెరిసిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. మధు కుమార్ తెలిపారు. 60మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు రిలే రేసుల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకాలను సాధించడమే కాకుండా బెస్ట్ అథ్లెట్ అవార్డును ను కూడా కైవసం చేసుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.మధుకుమార్ విద్యార్థినిని అభినందిస్తూ మరిన్ని పతకాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.సోమేశ్వర్‌రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివిఎస్‌కె.చక్రవర్తి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్‌ఎస్.లక్ష్మణరెడ్డి పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి-సీతమ్మధార : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు అధ్యక్షతన డిఎం అండ్ హెచ్ఒ కార్యాలయంలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై ఢిల్లీ నుంచి వచ్చిన పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ (పిఆర్‌సి) బృందం సభ్యులు డాక్టర్ పాదాలు, రమణ మంగళవారం సమీక్షించారు. వైద్య ఆరోగ్య శాఖలో క్షేత్ర స్థాయిలో, హెడ్ క్వార్టర్ నందు 5 రోజులు సమీక్ష చేయు నిమిత్తం విశాఖపట్నం జిల్లాకు వారంతా వచ్చారు. కార్యాలయ సిబ్బంది ప్రోగ్రాం అధికారులను, వారి పని తీరుపై సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది, కార్యాలయ సిబ్బంది హాజరు పరిశీలించి తగు సూచనలు చేశారు. మధ్యాహ్నం నుంచి క్షేత్ర సందర్శనకు కంచరపాలెం, దొందపర్తి, అగనంపూడి, దేవాడ, ఆనందపురం, రేవిడి, భీమిలి, గాజువాక, గోపాలపట్నం ఆరోగ్య కేంద్రాలను 5 రోజుల పాటు సందర్శించి సమీక్ష చేస్తారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బంది, క్షేత్ర సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు శారద అబాకస్ విద్యార్థులు

ప్రశంసాపత్రంతో విద్యార్థిని

ప్రజాశక్తి-పెందుర్తి : విజయవాడలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్, వేద గణితం పోటీల్లో పెందుర్తిలోని శారద అబాకస్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ప్రథమ స్థానం లో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ సైపరాజు తెలిపారు. విజేతలను ప్రిన్సిపల్‌తోపాటు క్రాంతి సుధ అభినందించారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వంశీరెడ్డి

శ్రీ స్వర్ణ నూకాంబిక వార్షికోత్సవం

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 74వ వార్డు దయాల్‌నగర్ క్వారీ రోడ్డులోని శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారి 14వ వార్షికోత్సవ పోస్టర్‌ను కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిప్పల వంశీరెడ్డి మాట్లాడుతూ, బుధవారం తెల్లవారుజామున అమ్మవారికి ఘటాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఈ ఘటాభిషేకంలో వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారికి నీరుతో అభిషేకం చేస్తారని తెలిపారు. అమ్మవారి ఘటాభిషేకం అనంతరం ఆలయ వార్షికోత్సవం లో భాగంగా కొత్త అమావాస్య పనులను ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అందిబోయిన తాతారావు, ఉపాధ్యక్షుడు ఆడారి రమణ, కోశాధికారి వైబి.నాయుడు, సంయుక్త కార్యదర్శి బొమ్మల అప్పలరాజు, ఊరుకోటి అచ్చుబాబు, పందుల వెంకట మహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

విజయగౌరికి మద్దతుగా ప్రచారం

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి -యంత్రాంగం
పద్మనాభం : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని కోరుతూ మంగళవారం పలు సంఘాల నాయకులు మండలంలో ప్రచారం నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహన్, ఇసాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబేద్కర్, గౌరవాధ్యక్షులు పైడిరాజు, భీమిలి సిఐటియు నాయకులు ఆర్ఎస్ఎన్.మూర్తి, అప్పలనాయుడు, విలేకరి కె.సత్యనారాయణ పలు గ్రామాల్లో పర్యటించి ఓటర్లను కలిశారు. విలాస్‌ఖాన్‌పాలెం గ్రామంలో బోని సన్యాసినాయుడు, కె.సన్యాసిరావులను కలిసి ఈ నెల 27వ తేదీన జరిగే ఎన్నికల్లో విజయగౌరిని గెలిపించాలని కోరారు.

మధురవాడ : విద్యావంతుల గొంతుకై నినదిస్తున్న ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫెడరేషన్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ కోరారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరిని గెలిపించాలని కోరుతూ మధురవాడలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, మారివలసలోని గిరిజన బాలికల ప్రతిభా గురుకులం, కొమ్మాదిలోని ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, వి టెక్నో విద్యాలయంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ, పిడిఎఫ్ వేదికలో ఉన్న వారంతా గొప్ప విలువలతో జీవిస్తున్న విద్యావంతులని తెలిపారు. ప్రజా, నిరుద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై శాసన మండలిలో సమర్థవంతంగా పోరాడుతున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులందరూ విజయగౌరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ప్రజా సంఘాల నాయకులు రఘుపతి వెంకటరమణ, పి.రాజుకుమార్, బి.భారతి, డి.కొండమ్మ, డి.అప్పలరాజు పాల్గొన్నారు.

డిస్కౌంట్ ధరకు ఇంజిన్ ఆయిల్

ప్రజాశక్తి -గాజువాక : భారత పెట్రోలియం సంస్థ 50వ వార్షికోత్సవం, అనురాధ ఆటో (శీలానగర్ పెట్రోల్ బంక్) 35వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం శీలా నగర్ బంకు వద్ద వన్డే తండర్ పేరుతో ఖాతాదారులకు డిస్కౌంట్ ధరకు అన్ని గ్రేడుల ఇంజిన్ ఆయిల్‌ను అందజేశారు. ఒక్క రోజులో 66,100 లీటర్లు అమ్మి సరి కొత్త రికార్డు సృష్టించారు. ఖాతాదారులకు 4టి ఇంజిన్ ఆయిల్ కొనుగోలుపై ఒక కిలో బాస్మతి బియ్యం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత్ పెట్రోలియం సంస్థ అధికారులు టెరిటరీ మేనేజర్లు దినేష్, శ్రీకాంత్, సేల్స్ ఆఫీసర్లు అభిషేక్, మన్విత, సంస్థ ప్రతినిధి యార్లగడ్డ వెంకన్న చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

వన్డే తండర్ కార్యక్రమంలో పాల్గొన్న వెంకన్న చౌదరి తదితరులు

అనధికార నిర్మాణాలకు నోటీసులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి మూడో జోన్ పరిధిలో అనధికార నిర్మాణాలకు పన్ను రూపంలో నోటీసులను పట్టణ ప్రణాళిక అధికారులు జారీచేశారు. 'అనధికార నిర్మాణాల జోరు!' శీర్షికన ప్రజాశక్తిలో మంగళవారం ప్రచురితమైన కథనానికి జివిఎంసి పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పందించారు. విద్యుత్ కనెక్షన్ నిలిపివేయాలని విద్యుత్ శాఖకు, 100 శాతం పన్ను జరిమానా వేయాలని రెవెన్యూ శాఖకు, కుళాయి కనెక్షన్ నిలిపివేయాలని నీటి విభాగానికి నోటీసులు పంపించారు. స్క్వాడ్ అందుబాటులో లేకపోవడంతో రెండు మూడు రోజుల్లో అనధికారిక నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకుంటామని జోన్-3 అసిస్టెంట్ సిటీ ప్లానర్ మధుసూదన్ బాబు తెలిపారు.

కిట్లతో విద్యార్థులు

నాంది ఫౌండేషన్ చేయూత

ప్రజాశక్తి- యంత్రాంగం
ఆనందపురం : ఆనందపురం మండలం బోయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6, 9వ తరగతి చదువుతున్న 71 మంది విద్యార్థినులకు నాంది ఫౌండేషన్ ఆధ్వర్యాన కిట్లు, స్పోర్ట్స్ షూస్, నోటు పుస్తకాలు, టీషర్టులు, క్రీడా సామాగ్రి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండబాబు మాట్లాడుతూ, నాంది ఫౌండేషన్ అందించిన చక్కటి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రీడా రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చెల్లా రామిరెడ్డి, నాంది స్కిల్ అసోసియేట్ ట్రైనర్ కీర్తన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెందుర్తి : జివిఎంసి 96వ వార్డు పరిధి పాత పెందుర్తి ఉన్నత పాఠశాలలో నాంది ఫౌండేషన్ సహకారంతో టీ షర్టులు, నోటు పుస్తకాలు, శానిటరీ నాప్కిన్లు, పెన్నులు, పెన్సిళ్లు, ఫుట్‌బాల్ తదితర ఆట వస్తువులను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిరణ్మయి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగంలో కూడా రాణించాలని సూచించారు. నాంది ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాంది ప్రతినిధులు స్వప్నరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ రాపేటి గణేష్, సభ్యులు అప్పారావు, దుర్గాభవాని, సిహెచ్.జగదీష్, శ్రీనివాస్, శారద, మాధురి, బాలమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 457 మందికి నాంది ఫౌండేషన్ ఆధ్వర్యాన ఒక్కొక్కరికి రూ.3 వేలు విలువ చేసే స్పోర్ట్స్ కిట్లను అందించినట్లు ప్రధానోపాధ్యాయులు జి.రవి తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తున్న సిరిపోలా సోమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సోమయాజులు, డ్రాయింగ్ మాస్టర్ మధుసూదనరావు, కె.శ్రీనివాసరావు, ప్రసాద్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

515 కేజీల గంజాయి స్వాధీనం

విలువ సుమారు రూ.26 లక్షలు

పట్టుబడిన గంజాయి, నిందితులతో పోలీసులు

ప్రజాశక్తి-అనకాపల్లి

అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.26 లక్షల విలువ గల 515 కేజీల గంజాయిని పోలీసులు జిల్లాలోని మాకవరపాలెం మండలం పైడిపాల జంక్షన్ వద్ద పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ప్రకారం... మాకవరపాలెం పైడిపాల జంక్షన్ వద్ద మంగళవారం నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై పి.దామోదర్‌నాయుడు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీలు చేశారు. ఆ సమయంలో నర్సీపట్నం వైపు వస్తున్న వాహనాలను నిలుపుదల చేస్తుండగా వ్యాను, బైక్‌ల పైన ఉన్న వ్యక్తులు వారి వాహనాలు ఆపి పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో పోలీస్ సిబ్బంది వెంబడించి వారిని పట్టుకున్నారు. నిందితులు చింతపల్లి, ఒడిస్సా, మాకవరంపాలెం ప్రాంతాలకు చెందినవారుగా పోలీసులు గుర్తించారు. వాహనాలను పరిశీలించగా, వ్యాను వెనుక వైపు 22 ప్లాస్టిక్ గోనె సంచులలో 515 కేజీల గంజాయిని గుర్తించారు. దానితో పాటు బొలెరో వ్యాన్‌లో ఉన్న రూ.1,500 నగదు, నాలుగు సెల్ ఫోన్, వ్యాను రికార్డులు, మూడు మోటార్ సైకిల్స్ స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను అరెస్టు చేశారు. చింతపల్లి మండలం, నూతిబంధ గ్రామంలో గంజాయి కొనుగోలు చేసి పాలమామిడి మీదుగా మాకవరపాలెం అక్కడ నుంచి తాళ్లపాలెం హైవేకు తరలించే ప్రయత్నం చేస్తుండగా పట్టుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుని గురించి దర్యాప్తు బృందాలు గాలిస్తున్నాయి. ఈ గంజాయి విలువల 26 లక్షలు ఉంటుందని పోలీసులు ఎస్ఐ తెలిపారు. ఈ కేసులో సమాచారం సేకరించి గంజాయి పట్టుకున్న సిబ్బంది నర్సీపట్నం డీఎస్పీ పోతురెడ్డి శ్రీనివాసరావు, ఎస్‌బి డీఎస్పీ బి.అప్పారావు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ బాల సూర్యారావు, నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై దామోదర్ నాయుడు, నాతవరం ఎస్సై సిహెచ్.భీమరాజు, మాకవరపాలెం హెచ్‌సి డి.నరసింగరావు, పిసిలు సిహెచ్ రామకృష్ణ, ఏ.సంతోష్ కుమార్, హెచ్‌జిఎల్.గంగరాజు, ఐటి కోర్ టీమ్ మూర్తిలను ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ మీడియా సమావేశంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్‌రావు పాల్గొన్నారు.

గంజాయి విక్రయ ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 184 కేజీల గంజాయిని, విక్రయ ముఠాను మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. కేసు వివరాలను విశాఖ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ - 2 డి.మేరీ ప్రశాంతి మీడియాకు వెల్లడించారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఆర్.అప్పలనాయుడుకు ఉదయం 7.30 గంటలకు గంజాయి రవాణా సమాచారం తెలిసిందని ఆమె పేర్కొన్నారు. ఈ క్రమంలో గాజువాక వుడా కాలనీ, కణితి రోడ్డులోగల మోర్ సూపర్ మార్కెట్ వెనుకభాగానికి చేరుకోగా కొంతమంది వ్యక్తులు కనిపించారన్నారు. వెంటనే దాడులు జరపగా విశాఖపట్నం, ఒడిశా, రాజస్థాన్‌లకు చెందిన ఎనిమిది సభ్యులు పట్టుబడ్డారన్నారు. వీరంతా ముఠాగా గంజాయి రవాణా సాగిస్తున్నట్టు తెలిపారు.

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు కావాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : వ్యవసాయ భూములు కలిగిన ప్రతి ఒక్కరూ ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి బి.మోహన్‌రావు అన్నారు. మండలంలోని మేడిచెర్ల గ్రామంలో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ తరహాలో ప్రత్యేక నెంబర్ ప్రతి రైతులకు అందించడం జరుగుతుందని, వారికి మాత్రమే ప్రభుత్వం కల్పించిన అన్ని రకాల సేవలు అందుతాయని తెలిపారు. పీఎం కిసాన్ ఆర్థిక సహాయం అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు. ఇప్పటివరకు ఈ మండలంలో 500 మంది రైతులు నమోదు చేయించుకున్నారని, మిగిలిన వారు ఈ నెలాఖరులోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సోమశేఖర్, రైతులు ముదునూరు అచ్యుతరామరాజు, సిరికి అప్పలనాయుడు, భూమిరెడ్డి నాగేశ్వరరావు, బొడ్డు బోసు, ఏఈఓలు లైలా, ప్రియాంక, విఏఏలు హరీష్ దొర, సుదీర్, శిల్ప, సౌజన్య, ఎంపిఈఓ హేమ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం లేక చింతపాక ప్రజల అవస్థలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలోని చింతపాక గ్రామానికి బస్సులు లేక ఆ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అనకాపలి - సీతయ్యపేట రోడ్డు నుండి దూరంగా చింతపాక గ్రామం ఉంది. గ్రామానికి చెందిన విద్యార్థులు, గ్రామస్తులు, విద్యా ఉపాధి పనులు నిమిత్తం అనకాపల్లి రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఈ గ్రామస్తులు బస్సు ఎక్కాలంటే సుమారుగా రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి రోడ్డుకు చేరుకోవాలి. అనకాపల్లి నుండి వెళ్లి వచ్చేవారు రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు ఎవరికైనా ఆరోగ్యం బాగోకపోయినా వృద్ధులు, వికలాంగులు ఎక్కడికైనా వెళ్లామన్నా ఇబ్బందులు తప్పడం లేదు. స్కూల్స్ కాలేజీ పిల్లలకు బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : కిశోర బాలికలకు మహిళా చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ ఏసిడిపిఓ శశికళ అన్నారు. స్థానిక ఏఎంఎఎల్ కళాశాలలో మంగళవారం అనకాపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో 'కిశోరి వికాసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శశికళ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాల బాలికల కోసం కిశోరి వికాసం పేరిట పలు అంశాలపై అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, పోక్సో యాక్ట్, మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న యువత, కిశోరి బాలికల పౌష్టిక ఆహారం అనే అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయబాబు పలు సామాజిక అంశాల పట్ల విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఐసీడీఎస్ సెక్టర్ సూపర్వైజర్ కృష్ణవేణి, కొత్తూరు మహిళా పోలీసులు టీ శిరీష, టీ శ్రీలత, అంగన్వాడీ కార్యకర్తలు మేరి సుజాత, చుక్కా లక్ష్మీ, రత్నం తదితరులు పాల్గొన్నారు.

వెంకుపాలెం సర్పంచ్‌కు భరత్ పరామర్శ

ప్రజాశక్తి-అనకాపల్లి : తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామ సర్పంచ్ రాపేటి నాగేశ్వరావును వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ మంగళవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనారోగ్య నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పార్టీ నాయకులు మలసాల కిషోర్, పెద్దిశెట్టి గోవింద్, మలసాల కుమార్ రాజా, కన్నం నాయుడు తదితరులున్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి నియోజకవర్గంలో వివిధ వ్యాధులతో బాధపడ్డ 11 మందికి మంగళవారం రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర చేతుల మీదుగా రూ.16లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సిఎం సహాయ నిధి చెక్కులు అందిస్తున్న పీలా గోవింద, సురేంద్ర

కౌలు రైతులకు రక్షణ కల్పించాలి

ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన ధర్నా

ఆర్‌డిఓ ఆఫీసు వద్ద ధర్నా చేస్తున్న రైతు నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

కౌలు రైతులకు రక్షణ కల్పించాలని, రైతు రుణాలను మాఫీ చేయాలని ఈ నెల 14న దలేవాల్ కమిటీ రైతు సంఘాలతో జరుగు చర్చలు విజయవంతం కావాలని కోరుతూ మంగళవారం అనకాపల్లి జిల్లా ఆర్డీవో కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు మాట్లాడుతూ ఢిల్లీలో ఫిబ్రవరి 14న దల్లేవాల్ కమిటీ, రైతు సంఘాలతో జరుగు చర్చలు జయప్రదం కావాలని, 23 పంటలకు గిట్టుబాటు ధరల చట్టం పార్లమెంట్లో చేయాలని, కౌలు రైతులకు రక్షణ కల్పించాలని, రైతుల రుణాలను మాఫీ చేసి రైతులకు రుణ విముక్తి కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం మండలం 10 గ్రామాలకు చెందిన రైతులు, కౌలు రైతు సంఘం నాయకులు కె.రామ సదాశివరావు, రైతు నాయకులు నాగేశ్వరరావు, కొండకర్ల పాల సంఘం అధ్యక్షులు నూకరాజు, ప్రకాష్, బుద్ధ రంగారావు, కనుమనాయుడు, భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతిపక్ష హోదా కోసం బ్లాక్‌మెయిల్'

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రతిపక్ష హోదా కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని టిడిపి అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఐదు సంవత్సరాలు పరిపాలన చేసిన వ్యక్తికి ప్రతిపక్ష హెూదా ఎంత మంది ఉంటే వస్తుందో, శాసనసభ రూల్స్ రెగ్యులేషన్ తెలుసుకోకుండా అహంకారంతో నియంతృత పోకడలతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేవలం 11 మంది సభ్యులను ఉన్న పార్టీకి శాసనసభ రూల్ నెంబర్ 19ఒ(4) ప్రకారం పతిపక్ష హెూదా ఉండదని పేర్కొన్నారు. ప్రతిపక్ష హెూదా ఇస్తేనే సభకు వస్తానని, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజల సమస్యలపై గళం విప్పడానికి శాసనసభ్యుడైతే చాలని గతంలో ఎంసిపిఐ ఓంకార్ అనేక ప్రజా సమస్యలను గొంతెత్తి మాట్లాడారని, ప్రస్తుత తెలంగాణ శాసనసభలో సిపిఐ శాసనసభ్యులు సాంబశివరావు ప్రజా సమస్యలపై మాట్లాడేటప్పుడు సమయాన్ని చూడకుండా స్పీకర్ అవకాశం ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీభోగిలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, బిజెపి నాయకులు బొడ్డేడ అప్పల నరసయ్య పాల్గొన్నారు.

కల్వర్టు మరమ్మతులు ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ 80వ వార్డు చినరామ స్వామి కోవెల కాము చెట్టుకు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు మరమ్మతు పనులు మంగళవారం ప్రారంభించారు. ఈ కల్వర్టు పూర్తిగా పాడవడంతో వార్డు నాయకులు బొడ్డేడ జోగినాయుడు, విల్లూరి రమణబాబు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే చొరవతో మరమ్మతులకు నిధులు మంజూరు చేశారు. ఇక్కడ కల్వర్టు పనులు వేగంగా జరుగుతున్నాయని డిఈ వేణుగోపాల్, జోగినాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బుద్ధ శ్రీనివాసరావు, సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళి,ాధర్మకర్త పెంటకోట చంద్రరావు పాల్గొన్నారు.

ఘనంగా పైడితల్లి అమ్మవారి పండగ

ప్రజాశక్తి బుచ్చయ్యపేట : మండలంలోని దిబ్బిడిలో మంగళవారం పైడితల్లి అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు. పరిసర గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్,నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజా ప్రతినిధులు నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు. పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఎడ్ల పరుగు పందెం పోటీలు నిర్వహించి విజేతలకు నగదు పురస్కారం అందించారు. పండుగ సందర్భంగా ఆలయం వద్ద బుచ్చియ్యపేట పిహెచ్సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

భీమవరంలో గంగాదేవి పండగ

కశింకోట : మండలంలోని జి.భీమవరం గ్రామ పరిధిలో వున్న శ్రీగంగాదేవి అమ్మవారి పండగ మంగళవారం జరిగింది. జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ భీమరశెట్టి రాంకీ అమ్మవారిని దర్శనం చేసికొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన్ను ఉత్సవ కమిటీ సన్మానించింది. గుడి వద్ద మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు పచ్చికోర విజయ్, రామచంద్ర, తురకలపూడి సూర్యనారాయణ, నాని బాబు, సత్తి బాబు, ప్రజలు పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న రాంకీ

అదనపు భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి.రవికుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత రికార్డులను, మందులను పరిశీలించారు. పీహెచ్సీలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడారు. హాస్పటల్ ప్రాంగణాన్ని పరిశీలించి, జరుగుతున్న అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. స్థానిక వైద్యాధికారిణి ఈ.పూజ్య మేఘన ఆస్పత్రి పనితీరును డి.ఎంహెచ్ఓకు వివరించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 3,36,681 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయటానికి లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రస్తుతం 3,23,427 మంది వేశామని చెప్పారు జిల్లాలోని పెన్షన్ల పరిశీలన జరుగుతుందని దీని గురించి ఐదు క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న పిహెచ్సి అదనపు భవనాలను ఎంతవరకు పనులు జరిగాయని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్సీ పరిసరాలను పరిశీలన చేశారు. ఈయన వెంట వైద్య సిబ్బంది పుష్ప రాజ్, అల్లు సత్యమూర్తి తదితరులున్నారు.

బూడి, భరత్‌కుమార్‌లను సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు

గంగాలమ్మను దర్శించుకున్న బూడి, భరత్

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం మూలపేటలో మంగళవారం శ్రీగంగాలమ్మ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మందపాటి జానకి రామరాజు, పెద్దిశెట్టి గోవింద, జాజుల రమేష్, మలసాల కుమార్‌రాజా, కోరుకొండ రాఘవ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామ దేవత శ్రీ గంగాలమ్మ జాతర మహోత్సవం సందర్భంగా వైసిపి అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనకాపల్లి మండలం మార్టూరు గ్రామ దేవత పరదేశిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందచేశారు.

శివాలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం గ్రామానికి చెందిన చిరు వ్యాపారి ఉసిరిగల రమేష్ రూ.10,116 విరాళం మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్, కోరాడ శ్రీనివాసరావు, దనిమిరెడ్డి శ్రీనివాసరావు, ముర్రి కనకరాజు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న రమేష్

ఘంటసాలకు ఘన నివాళి

బీచ్ రోడ్డులో ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ

అమర గాయకుడు ఘంటసాల గీతాలు అనితర సాధ్యమని సినీ హీరో కంచర్ల ఉపేంద్ర బాబు అన్నారు. గాన గంధర్వుడు ఘంటసాల 51వ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం ఆర్కే బీచ్ రోడ్డులో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా హీరో ఉపేంద్ర బాబు మాట్లాడుతూ గాయకునిగా, సినీ సంగీత దర్శకునిగా సినీ రంగానికి సేవలందించిన ఘంటసాల క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 18 నెలలు జైలు జీవితం అనుభవించిన దేశ భక్తుడని కొనియాడారు. కార్యక్రమంలో సినీ నిర్మాత, ఉపకార్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కంచర్ల అచ్యుతరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త భాస్కరభట్ల సత్య ప్రసాద్ శర్మ, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, వివిధ కళా సంస్థల ప్రతినిధులు బొమ్మిడి సత్యనారాయణ, మధుపాడ రమణి, ఇందిరా సాహిణి, పోలీస్ నరసింగ్, కెఎస్.ప్రకాష్, వై.నాగేంద్రమ్మ, ఏలూరు లక్ష్మి, ఉపకార్ ట్రస్ట్ ఇంచార్జ్ సుధీర్, వివి.చారి, రామకృష్ణ పాల్గొన్నారు.

అనకాపల్లి : స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో వేల్పులవీధి జివిఎంసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధుర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు 51వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు తెలుగు సినీ పాటల పోటీలు నిర్వహించగా సుమారు 25 మంది పాల్గొన్నారు. వారిలో ఐదుగురు విజేతలను ఎంపిక చేసి ప్రశంసా పత్రాలు, ఘంటసాల మెడల్స్ అందజేశారు. ఘంటసాల సేవలకు గుర్తింపుగా ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం ఘంటసాలకు భారతరత్న పురస్కారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వినకోట నీలేష్ గుప్తా, పట్నాల కృష్ణమోహన్, రొబ్బి మల్లేశ్వరరావు, కొత్తూర్తి రామారావు, నందేల అప్పారావు, డేగల సత్యనారాయణ, ఊడా నాగేశ్వరరావు, ఉపాధ్యాయిలు ఆర్.ఉదయ కిరణ్‌కుమార్, వి.వరలక్ష్మి, డి.నీలేష్‌విజయ్ పాల్గొన్నారు.

యలమంచిలిలో ఘంటసాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

యలమంచిలి : ఘంటసాల వర్ధంతి సందర్భంగా యలమంచిలో మంగళవారం వర్ధంతి సభ జరిగింది. దీనికి ఎంపిపి బోదెపు గోవింద్ ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ రంగరించిపోసిన గానామృత ధారలు కురిపించిన మహోన్నత వ్యక్తిగా ఘంటసాలను కీర్తించారు. పాటకు మారుపేరుగా పేరుగాంచిన ఘంటసాల తెలుగువారి మనసుల్లో చిరస్థాయి స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఎ బంగారు శెట్టి, పంచాయతీరాజ్ ఏఇ సోమశేఖర్, లెక్షరర్ పూరిజగన్నాథ్, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధి సోమేశ్వరరావు, సున్నం నాగేశ్వరరావు, మడగల సత్యనారాయణ, పాపారావు, తాతారావు, వనం నాగేశ్వరరావు, సాంబశివరావు, వి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సుగర్స్ రైతులను మోసగిస్తున్న కూటమి నేతలు

ప్రజాశక్తి-దేవరాపల్లి, చోడవరం రూరల్

చోడవరం (గోవాడ) సుగర్ ఫ్యాక్టరీ రైతులు పట్ల టిడిపి కూటమి నాయకులు మొసలి కన్నీరు కార్చుతూ వారిని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి రోజు రోజుకు అధ్వానంగా తయారవుతుందని, కష్టాల్లో ఉన్న రైతులను, కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. జిల్లాలోని సుగర్ ఫ్యాక్టరీలను ఆదునికీకరించి పూర్వ వైభవం తెస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన అనకాపల్లి ఎంపీ, బిజెపి నేత సిఎం రమేష్ పట్టించుకోలేదన్నారు. రైతులు, సుగర్ ఫ్యాక్టరీ సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినట్లు, ఆయన సానుకూలంగా స్పందించినట్లు ప్రకటనలు చేసిన జనసేన చోడవరం ఇన్‌ఛార్జి పివియస్‌ఎన్ రాజు, ఇప్పుడు రైతులు సమస్యలు పరిష్కరించాలని లేదంటే ఉద్యమాలు చేస్తామని ప్రకటనలు చేయడం శోచనీయమన్నారు. అధికారంలో ఉన్నది ఎవరు? ఉద్యమాలు చేస్తున్నది ఎవరు? పరిష్కారం చేయవలసింది ఎవరు? అని వెంకన్న ప్రశ్నించారు? ఇప్పటికైనా అధికారంలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నేతలు నాటకాలు కట్టిపెట్టి రైతులు, కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీని ఆధునికీకరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని వెంకన్న హెచ్చరించారు.

ఢిల్లీ ధర్నాలో విశాఖ డివిజన్ జీవిత బీమా ఏజెంట్లు

ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్న విశాఖ జీవిత బీమా ఏజెంట్లు

ప్రజాశక్తి-అనకాపల్లి

జీవిత బీమా ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మంగళవారం భారీ స్థాయిలో జరిగిన ధర్నాలో విశాఖ డివిజన్‌కు చెందిన ఏజెంట్లు పాల్గొన్నారు. ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఏఓఐ) ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు అనకాపల్లి జీవిత బీమా ఏజెంట్స్ ఢిల్లీ వెళ్లారు. ఈ సందర్భంగా అనకాపల్లి బ్రాంచ్ అధ్యక్షులు పెంటకోట సైదు నాయుడు స్థానిక విలేకర్లతో ఫోన్‌లో మాట్లాడుతూ ఏజెంట్ల మీద కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వ్యతిరేక నిర్ణయాలకు నిరసనగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి విశాఖపట్నం డివిజన్ నుండి సుమారు 800 మంది ఏజెంట్లు హాజరైనట్టు తెలిపారు. డివిజన్ కమిటీ అధ్యక్షులు యం నాగరాజు, డివిజన్ జనరల్ సెక్రటరీ యన్ ఆర్ ఠాగూర్ ఆధ్వర్యంలో అనకాపల్లి నుండి మహిళా ఏజెంట్స్‌తో సహా చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇన్సూరెన్స్ ప్రీమియం మీద జిఎస్‌టిని ఎత్తి వేయాలని, పాలసీ హోల్డర్లకు బోనస్‌లు పెంచాలని, ఏజెంట్స్‌పై విధించిన క్లా బ్యాక్ తొలగించాలని, గ్రామీణ ప్రాంతం ప్రజల ఆర్థిక పరిస్థితికి అనుకూలంగా మినిమం బాండ్ వాల్యూ లక్ష చేయాలని తదితర సమస్యలపై దేశ వ్యాప్తంగా సుమారు లక్షయాభైవేల ఏజెంట్లు ఈ ధర్నాలో పాల్గొన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మాణిక్యరావు, ఉప్పునూరి అప్పారావు, పీలా శ్రీనివాసరావు, గొర్లి శంకరావు, టి.హరిబాబు, గయాపూర్ భాస్కర్, అలంక నాగేష్, దుర్గారావు, కొణతాల నూక అప్పారావు, వెన్నెల సన్యాసిరావు, చింత సురేష్, యస్ సత్యారావు, బొట్టా మారాజు, జగ్గారావు, ఏ రాజేశ్వరి, జయంతి, అభిదాబాను, మావుళ్ళు, వానపల్లి కన్నారావు, మదీనా తదితరులు పాల్గొన్నారు.

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సుల పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిందని జిల్లా విద్యాశాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగు, హ్యాండ్ లూమ్ వీవింగ్, టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరి కోర్సులకు సంబంధించి పరీక్షలు ఈనెల 19 నుంచి 28 వరకు జరుగుతాయని, పూర్తిస్థాయి పరీక్షల తేదీలకు సంబంధించి వెబ్సైట్ www.bse.ap.gov.inలో పరిశీలించాల్సిందిగా కోరారు.

13న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి-సబ్బవరం : సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 13న ఉదయం 10 గంటలకు జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యాన నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నక్కపల్లి హెటిరో ఫార్మా కంపెనీ, అచ్యుతాపురం యోకొహమా టైర్స్ తయారీ సంస్థల నందు 400 ఉద్యోగాల భర్తీకి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐటిఐ, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదువుకున్న ఆసక్తి గల యువతీ, యువకులు వారి యొక్క బయోడేటాతో సదరు జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు మొబైల్ నెంబర్ 8143277610కు సంప్రదించాలని కోరారు.

నేడు ఉమామహేశ్వరి తీర్థ మహోత్సవాలు ముగింపు

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లిలో శ్రీ ఉమామహేశ్వరి దేవి తీర్థ కళ్యాణ మహోత్సవాలు బుధవారంతో ముగియనున్నాయి. నాలుగు రోజులపాటు ఈ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చివరి రోజు 12న జిల్లాస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన జరుగుతుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన పదిమంది విజేతలకు రూ.20 వేలు, రూ.18 వేలు, రూ.16 వేలు, రూ.14 వేలు, రూ.12 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.2 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనే ఎడ్లబండ్లుకు ప్రయాణ చార్జీలు నిమిత్తం వెయ్యి రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. రాత్రికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

సముద్ర తీరంలో పరిశుభ్రత

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని వాడపాలెం సముద్ర తీరాన్ని ఆ పరిసర ప్రాంతాన్ని వాడపాలెం గ్రామ యువత పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. వాడపాలెం సముద్రం తీరంలో మాఘ పౌర్ణమి సందర్భంగా జరగనున్న తీర్థ మహోత్సవానికి సముద్ర స్థానానికి వచ్చే భక్తులకు ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమం చేపట్టారు. సముద్ర తీరం, పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థ పదార్థాలని శుభ్రం చేసి వాటిని కాల్చడం జరిగింది. తీరానికి వచ్చే భక్తులు చెత్త ఎక్కడ పెడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్‌లో వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత జగదీష్, సోమేశ్, వెంకటేష్, శివ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

తీరంలో చెత్తాచెదారం ఏరుతున్న వాడపాలెం గ్రామ యువత

రోడ్లపైనే మురుగునీరు..!

- ఇళ్లలోని వాడుక నీరు మళ్లింపులో నిర్లక్ష్యం
- గుంతలమయమైన రోడ్డులో జనం అవస్థలు
- వాహనదారుల కష్టాలు పట్టని అధికారులు

ప్రజాశక్తి- మాడుగుల : ఇళ్లల్లో వాడుతున్న వాడుక నీటిని ఆర్అండ్‌బి రోడ్డుపైన వదిలేయడంతో ఆ తోవలో రాకపోకాలు సాగించే ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలో కేజీ పురం జంక్షన్‌లో సంతోషిమాత అన్నదానం సత్రం పక్కన ఉన్న ఆర్అంబి రోడ్డుపై చుట్టుపక్కల ఉన్న ఇళ్లల్లోని వారంతా తాము వాడుతున్న వాడుక నీటిని యథేచ్ఛగా రోడ్డుపైకి వదిలేస్తున్నారు. కొన్నాళ్లుగా ఇదే తంతుగా సాగుతున్న ఈ వ్యవహారాన్ని ఎన్నిసార్లు విన్నవించినా, గ్రామపంచాయతీగానీ, అధికారులుగానీ పట్టించుకోవడం లేదు. దీంతో రోడ్డుపైనే కాలువలా మురుగునీరు ప్రవహించడంతో అటుగా నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగుతుండడంతో, రోడ్డుపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతంలో రోడ్డంతా గోతులమయమై పోయింది. నిరంతరం ఇలాగే రోడ్డుపైనే నీరు ప్రవహించడం, వాహనాల రాకపోకల ధాటికి చిన్న గోతులు కాస్తా రోజురోజుకూ పెద్దవిగా మారి, ఇపుడు రోడ్డు ఆనవాలు లేకుండా పోయింది. రోడ్డుపై ఏర్పడ్డ భారీ గోతుల్లో మురుగునీరు నిలిచి ఉండడంతో అటుగా వెళ్లేవారు ఇబ్బందులు పడడంతో పాటు తరచూ ప్రమాదాలు చోటు చేసు కుంటు న్నాయి. కొద్ది రోజుల క్రితం కోతకు గురైన రోడ్డును ఆర్అండ్ బి అధికారులు మరమ్మతులు చేసినప్పటికీ, మళ్ళీ వాడుక నీటిని యథావిధిగా రోడ్డుపైన వదిలేయడంతో రోడ్డంతా మళ్లీమళ్లీ గోతులమయంఆగా మారిపోతోంది. దీనిపై సంబంధిత శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, నిర్లక్ష్యంగా వాడుకనీటిని రోడ్డుపై వదిలేస్తున్న వారికి అవగాహన కల్పించడం, అయినప్పటికీ వినకపోతే, తగు చర్యలు తీసుకోవడం ద్వారా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. అదేసమయంలో వాడుకనీరు రోడ్డుపైకి రాకుండా వేరేవైపునకు మళ్లించేలా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. అలాగే ఇళ్లల్లోని వాడుకనీరు భూమిలోకి ఇంకిపోయేలా ఇంకుడు గుంతల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టాలని కోరుతున్నారు. రోడ్ల సంరక్షణను ఆ ప్రాంతంలోని వారంతా బాధ్యతగా గుర్తించేలా వారిని చైతన్యపరచాలని కొందరు సూచిస్తున్నారు.

కెజి.పురం జంక్షన్‌లో రోడ్డుపైనే పారుతున్న మురుగునీరు

మోదమ్మకు వెండి ఆభరణం వితరణ

ప్రజాశక్తి- మాడుగుల : మండలంలోని ఎం.కోడూరు గ్రామదేవత మోదకొండమ్మకు జాలంపల్లి గ్రామానికి చెందిన గొర్లి శ్రీనివాసరావు, కొండాజీ దంపతులు కుమారులు అనుదీప్, శ్రీలత, దిలీప్, శేషు దంపతులు అర కిలో వెండి, అలాగే ఎం. కోడూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఎస్ఐ పోతిన వెంకటరమణ, త్రివేణి దంపతుల కుమార్తెలు లక్ష్మీప్రసన్న, సౌజన్యలు పావు కిలో వెండిని, అదే గ్రామానికి చెందిన కొప్పిశెట్టి రాజకుమార్, లక్ష్మి దంపతులు అర కిలో వెండిని వితరణగా అందజేశారు. వెండితో మోదమ్మ విగ్రహానికి ఇరువైపులా అమర్చేందుకు వెండితో సింహం బొమ్మలను తయారు చేయించి మంగళవారం ఆలయ కమిటీ ఛైర్మన్,గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావుకు అందించారు. కార్యక్రమంలో పడాల అప్పలనాయుడు, ముమ్మిన రమణ బాబు,కలిమి గోపాల్,మజ్జి మహేష్, బొడ్డు నానాజీ,పోతిన జగదీష్, జొన్నపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తలుపులమ్మ తల్లి పండగ

ప్రజాశక్తి -గొలుగొండ :మండలంలోని గుండుపాల గ్రామంలో మంగళవారం తలుపులమ్మ తల్లి పండుగను గ్రామ పెద్ద చినబాబు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. పండుగ నేపథ్యంలో ఆలయం వద్ద భక్తుల కోలాహలం నెలకొంది.

విద్యార్థినులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

స్పోర్ట్స్ కిట్లు అందుకున్న విద్యార్థినులు

ప్రజాశక్తి -యస్ రాయవరం.: మండలంలో ధర్మవరం అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు నాంది ఫౌండేషన్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు తెలిపారు. 6,7,8,9 తరగతుల బాలికలకు నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహేంద్ర ఆర్థిక సహాయంతో రెండు టి షర్ట్స్, స్పోర్ట్స్ మెటీరియల్, షూష్, నోట్ బుక్స్, పెన్స్ తో కూడిన కిట్లను 80 మంది బాలికలకు అందించారు నాంది ఫౌండేషన్‌కు హెచ్ఎం ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాంది ఫౌండేషన్ స్కిల్ అసోసియేట్ టి.అనిత, ఉపాధ్యాయులు లలితాంబ, కుసుమ కుమారి, విమలాదేవి, దీపిక, శోభారాణి, ఆర్ అప్పలనాయుడు, గారా ప్రకాష్, సూరిబాబు పాల్గొన్నారు.

అన్న సమారాధన

అన్న సమారాధనలో పాల్గొన్న భక్తులు

ప్రజాశక్తి -నక్కపల్లి :మండలంలోని ఉపమాక దుర్గాదేవి ఆలయ దశమ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల గోత్రనామాలతో అర్చకులు మహేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. భక్తుల భారీగాతరలివచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ధర్మకర్త కొప్పిశెట్టి వెంకటరమణ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. సామాజికవేత్త నవర నూకరాజును ఆలయ కమిటీ ఘనంగా సత్కరించింది.

మాఘపౌర్ణమి జాతరకు పటిష్ట ఏర్పాట్లు

ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి -యస్ రాయవరం: మండలంలో రేవుపోలవరం సముద్ర తీరంలో బుధవారం జరగనున్న మాఘపౌర్ణమి జాతరకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు నర్సీపట్నం డిఎస్‌పి పి శ్రీనువాసరావు తెలిపారు. మంగళవారం ఉదయం అడ్డరోడ్డు నాలుగురోడ్ల కూడలి నుండి రేవుపోలవరం జాతర జరిగే ప్రాంతాలను ఆర్‌డిఒ వివి రమణతో కలిసి పరిశీలించారు. జాతరకు వచ్చే యాత్రికులకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, ఇబ్బందులు కలగకుండా బందోబస్తు ఏర్పాట్లపై సిఐ లొద్దు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. తీర ప్రాంతంలోను, కీలక ప్రదేశాలలో డ్రోన్ల ద్వారా గస్తీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జాతరలో భక్తుల భద్రతకై ముగ్గురు సిఐలు, పదిమంది ఎస్ఐ లు, రెండువందలపైగా సిబ్బందితో మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. యాత్రకు వచ్చే భక్తులకు నర్సీపట్నం డిపో నుండి 35 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు సత్యసాయి సేవా సమితి సభ్యులు తీరం వెంబడి ఐదుచోట్ల టెంటులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెరైన్ సిఐ వై మురళీరావు, యస్ఐ విభీషణరావు, తహశీల్దారు జె రమేష్‌బాబు, ఎంపిడిఒ సత్యన్నారాయణ, స్థానిక టిడిపి మండలశాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, కార్యదర్శి గుర్రం రామకృష్ణ, మాజీ అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు, రెండు గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు.

ఇ-శ్రమ్‌లో పేర్లు నమోదుకు అవకాశం

ప్రజాశక్తి-మాడుగుల : మండలంలోని ఉన్న వ్యవసాయరంగ కార్మికులు, ఆశావర్కర్లు, వలస కార్మికులు, ఇళ్లల్లో, దుకాణాలలో పనిచేయు కార్మికులు భవన నిర్మాణ కార్మికులు, కొరియర్ బాయ్స్, తోపుడు బండి వర్తకులు ఇలా ప్రతి ఒక్క అసంఘటిత రంగ కార్మికుల తమ పేర్లను ఈ శ్రమ్ పథకంలో ఉచితంగా నమోదు చేసుకోవాలని ఎంపిడిఒ కొంకి అప్పారావు తెలిపారు. 16–59ఏళ్ల వయస్సు కలవారు అర్హులని, వెబ్ సైట్ వివరాలు, ఇతర సమాచారం కోసం సమీప గ్రామవార్డు సచివాలయం, మీసేవ కేంద్రాల్లోగానీ లేకుంటే స్థానిక లేబర్ కార్యాలయంలో సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చునని సూచించారు. ఇఎస్ఐ, పిఎఫ్ ఉన్న కార్మికులు ఈ పథకానికి అనర్హులన్నారు.

గజ ఈతగాళ్లకు టీషర్టుల పంపిణీ

ప్రజాశక్తి -యస్ రాయవరం :మగపౌర్ణమి తీర్థం సందర్భంగా సేవలు అందించే గజ ఈతగాళ్లకు సీఐ ఎల్ రామకృష్ణ ద్వారా టీషర్టులను అందించినట్లు జెడి కలెక్షన్ అధినేత జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాఘపౌర్ణమి స్నానానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి సముద్రంలో స్నానాలు చేసే సమయంలో వారికి రక్షణగా నిలిచే గజ ఈతగాళ్లను గుర్తించేందుకు వీలుగా వీరికి ప్రత్యేకంగా టీషర్టులను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఐ విభీషణరావు, గుర్రం సూర్యం, జనసేన మండల ప్రెసిడెంట్ పప్పల శివ, కోవిరి మహేష్, కానిస్టేబుల్ శ్రీనివాసు పాల్గొన్నారు.

ప్రత్యేక గుర్తింపు కార్డులకు రైతుల పేర్లు నమోదు

- 25లోగా రిజిస్ట్రేషన్‌కు అవకాశం

లప్రజాశక్తి -నక్కపల్లి : వ్యవసాయ సంక్షేమ ఫలాలు పొందాలంటే రైతులందరూ ప్రత్యేక గుర్తింపు కార్డు కోసం ఫార్మర్ రిజిస్టర్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఉమా ప్రసాద్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల ఆర్బిఎస్ కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్టర్‌లో రైతుల వివరాల నమోదు ప్రక్రియను ప్రారంభించగా, ఎఒ ఉమాప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా వచ్చే పీఎం కిసాన్, రైతుభరోసా, పంటలబీమా, ఇతర పథకాల ప్రయోజనాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్టర్‌లో నమోదు కావాలని సూచించారు. ఆర్ఎస్ కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నారని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని 12,750 పిఎం కిసాన్ లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పటివరకు 18 విడతల కేంద్రసాయం పొందిన రైతులు, 19వ విడత లబ్ధి పొందాలంటే తప్పనిసరిగా ప్రత్యేక గుర్తింపు కార్డు ఉండాలన్నారు.

25లోగా రైతుల వివరాల నమోదు

గొలుగొండ : సచివాలయ రైతు సేవా కేంద్రంలో రైతులందరూ తమ భూముల వివరాలు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కే.సుధారాణి తెలిపారు. 1బి కాపీ, ఫోన్ నెంబర్ లింక్ అయి ఉన్న ఆధార్ కార్డుతో సచివాలయ రైతు సేవా కేంద్రాలకు వెళితే రైతు సేవా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రిజిస్టర్ చేయించుకోలేని రైతులకు ప్రభుత్వ ప్రయోజనాలు, రాయితీలు వర్తించవన్నారు.

రోలుగుంట : రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రోలుగుంట మండల వ్యవసాయాధికారి ఎస్.విజయలక్ష్మీ కోరారు. ఈ నెల 25వరకు మాత్రమేరిజిస్ట్రేషన్‌కు గడువు ఉందన్నారు. దీనికి ఆధార్ కార్డు, పట్టా దార్ పాసు పుస్తకం, ఆధార్ లింక్ అయిన మొబైల్, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు తీసుకుని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అయితే ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు.

నక్కపల్లిలో రైతుల వివరాలను నమోదు చేస్తున్న వ్యవసాయాధికారి, సిబ్బంది

సర్వం బంద్!

- అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలతో అట్టుడికిన మన్యం
- మూతబడిన బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు
- వ్యాపారసంస్థల స్వచ్ఛంద సంఘీభావం... బోసిపోయిన పర్యాటక ప్రాంతాలు

1/70 చట్టాన్ని సవరించాలన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ విజయవంతమైంది. దట్టమైన పొగమంచులోనూ వేకువజామునే అఖిలపక్షపార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రోడ్లపైకి చేరి నిరసన చేపట్టారు. సిపిఎం, సిపిఐ, వైసిపి, కాంగ్రెస్ నేతలు సంఘీభావం ప్రకటించి పాల్గొన్నారు. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, దుకాణాలు, హోటళ్లు స్వచ్ఛందంగా మూతబడ్డాయి, వాహన రాకపోకలు స్తంభించిపోయాయి. రోడ్లన్నీ కర్ఫ్యూను తలిపించేలా నిర్మానుష్యంగా మారాయి. రోడ్లపై బైఠాయించి రాస్తారోకోలు,మానవహారాలు, ర్యాలీలు, వంటావార్పు, ఇతర నిరసనలు, నినాదాలతో మన్యం హోరెత్తింది.

(ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం)

ప్రజాశక్తి-పాడేరు టౌన్: 1/70 చట్టంపై విశాఖలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో టిడిపి ముఖ్య నేత, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల వేదిక పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ తొలిరోజు మంగళవారం విజయవంతమైంది. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు మొదలుకుని అన్ని మండల కేంద్రాల్లోనూ బంద్ పక్కాగా జరగడంతో ఏజెన్సీలో జనజీవనం స్తంభించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స, పాడేరు ఎమ్మెల్యే ఎం.విశ్వేశ్వరరాజు, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర, ఎపి గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ వైసిపి నాయకులు కూడా సుబ్రహ్మణ్యం, దండకారణ్య లిబరేషన్ ఆర్గనైజేషన్ కేంద్ర కమిటీ ప్రతినిధి మాణిక్యం నేతృత్వంతో వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజా సంఘాలు సంయుక్తంగా తెల్లవారుజాము 4 గంటలకే అఖిలపక్ష రాజకీయ, ప్రజా సంఘాల వేదిక నాయకులు రోడ్లపైకి వచ్చి బంద్ పాటించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కాలేజీలు దుకాణాలు, హోటళ్లు, స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఆర్‌టిసి, ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలు సైతం రోడ్డెక్కలేదు. పాడేరు పట్టణంలో రోడ్లు నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. ఏజెన్సీలో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. .జడ్‌పి చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, మాజీ ఎంపి గొడ్డేటి మాధవి, మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జిసిసి మాజీ చైర్మన్ స్వాతిరాణి, గిరిజన సంఘం జిల్లా నాయకులు ఎల్.సుందరరావు సిపిఐ జిల్లాకార్యదర్శి సత్యనారాయణ అమర్, పెదబయలు జడ్ పిటిసి బొంజుబాబు, ఎంపిపి ఉమామహేశ్వరరావు, వైసిపి నాయకులు కూడా సురేష్, టి.సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జీవన్ కృష్ణ, ఆదివాసీ గిరిజన కాఫీ రైతుల జాతీయ నాయకులు లక్కు పాల్గొన్నారు.

అరకులోయ/ అరకు రూరల్: అరకు లోయలో రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ సక్సెస్ అయ్యింది. అరకులోయలో దుకాణాలు, పెట్రోల్ బంక్, టూరిజం హోటల్స్, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. గిరిజన మ్యూజియం, కాఫీ మ్యూజియం, పద్మావతి గార్డెన్, రణజిల్ల వాటర్ ఫాల్స్ మూతబడ్డాయి మూతపడ్డాయి. ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాకపోకలు నిలిచిపోవడంతో అరకులోయ ఆర్టీసీ కాంప్లెక్స్ వెల వెలబోయింది. అరకులోయ టౌన్షిప్ రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారింది. పార్టీలకతీతంగా ఆదివాసి గిరిజన ప్రజా, ఉద్యోగ సంఘాలు రోడ్లపైకి వచ్చి నినాదాలు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ రోడ్డు వద్ద విద్యార్థులు ర్యాలీ మానవహారం నిర్వహించారు. రోడ్లపైనే భోజనం చేశారు. .బంద్‌లో ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు జి బుజ్జిబాబు, చినబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు,వైసిపి, నేత కమిడి అశోక్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి శాంతి కుమారి, పాల్గొన్నారు. సిఐ హిమ గిరి, ఎస్ఐ గోపాలరావు ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు.

మూతబడిన అరుకు గిరిజన మ్యూజియం

పాడేరులో వేకువజామున మంచులోనే నిరసనకు దిగిన అప్పలనర్స, సురేంద్ర, తదితరులు

పెదబయలు : అయ్యన్న వ్యాఖ్యలకు నిరసనగా మన్యం బంద్‌లో భాగంగా సిపిఎం మండల కార్యదర్శి బొండా సన్నిబాబు ఆధ్వర్యంలో ఉదయం ఐదు గంటలకే అఖిలపక్ష నేతలు రోడ్డుపై చేరి బైఠాయించారు. మాజీ ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ పాల్గొని సంఘీభావంగా నినాదాలు చేశారు. అయ్యన్న వ్యాఖ్యలపై జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, ఆర్‌టిసి జోనల్ చైర్మన్ దొన్నుదొర వైఖరి స్పష్టం చేయాలన్నారు. బంద్‌తో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, దుకాణాలు మూతబడ్డాయి. వాహన రాకపోకలు స్తంభించాయి. బంద్‌లో గంపరాయి సూరయ్య కొమ్ము పృథ్వీరాజ్, బొండా గంగాధరం కె, సూర్యనారాయణ జర్సింగి బాలం నాయుడు పాల్గొన్నారు.

హుకుంపేట: మన్యం బంద్ ప్రభావంతో బ్యాంకులు, పెట్రోల్‌బంక్‌లు, దుకాణాలు, మూతబడ్డాయి. వారపుసంత బోసిపోయింది. సంతారి బూరుగుపుట్టు, ఉప్ప పరిసర ప్రాంతాల్లో రోడ్డుపై బైఠాయించి, కర్రల గేటు కట్టి వాహనాలను నిలుపుదల చేశారు. సిపిఎం, వైసిపి, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఎంపిపి కూడా రాజు బాబు, వైస్ ఎంపిపి సూడిపల్లి కొండలరావు, ఆదివాసి మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ హైమావతి, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాపుల కృష్ణారావు, సోమన్న, సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణరావు, రామారావు, ఎం.విశ్వేశ్వరరావు ఉన్నారు.

గిరిజన ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యాన..

నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన ఉద్యోగుల ఐక్యవేదిక నేతలు

విశాఖ కలెక్టరేట్ : 1/70 చట్టం రక్షణకు 48 గంటల పాటు ఏజెన్సీలో చేపట్టిన బంద్‌కు మద్దతుగా మంగళవారం విశాఖ నగరంలోని ఎల్ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ గిరిజన సంఘాల ఉద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం, ఆదివాసీ గిరిజన సంఘం, ఆదివాసీ రిజర్వేషన్ సంరక్షణ సేవా సంఘం, దండకారణ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. కిముడు చిన్నంనాయుడు, ఉల్లి బాబు, ఎస్.అప్పలరాజు, కె.శోభన్ కుమార్ మాట్లాడారు. స్పీకర్ అయ్యన్నపాత్రుని వ్యాఖ్యలను ఖండించారు. కార్యక్రమంలో జిఆర్.మూర్తి, ఒ.రామలింగం, ధర్మరాయ్, ఎ.అప్పలనాయుడు, ఎస్.శోభన్, ప్రసాదరావు, తౌడన్న, కె.రామారావు, రామునాయుడు, గీత పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

డుంబ్రిగుడ : మండలంలో ఆదివాసీ గిరిజనసంఘం, సిపిఎం, వైసిపి, అఖిల ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో రాష్ట్ర మన్యంబంద్ విజయవంతమైంది. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు హైవే రోడ్డుపై బైఠాయించి బంద్ పాటించారు. చాపరాయి జలపాతం, దుకాణాలు మూతబడగా,ప్రైవేట్,ప్రభుత్వ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

ముంచింగిపుట్టు :మండల కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎంఎం శ్రీను ఆధ్వర్యంలో అఖిలపక్ష ప్రజాసంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. దుకాణాలు, స్వచ్ఛందంగా మూతబడ్డాయి. వాహనాలు నిలిచిపోయాయి. నాలుగు రోడ్ల కూడలి వద్ద వామ పక్షాలు, ప్రజా, ఉద్యోగసంఘాల నేతలు పాల్గొన్నారు.

అనంతగిరి (అరకు రూరల్) :అరకు ఘాట్ రోడ్డు ముఖద్వారమైన వెంకయ్యపాలెం జంక్షన్‌లో సిపిఎం మండల కార్యదర్శి కిల్లో మొస్య అధ్యక్షతన బంద్ జరిగింది. సిపిఎం అనంతగిరి జెడ్‌పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ, పర్యాటకాభివృద్ధి పేరుతో గిరిజనులకు రక్షణగా ఉన్న 1/70చట్టాన్ని సవరించాలన్న స్పీకర్ అయ్యన్న వ్యాఖ్యలు దుర్మార్గమన్నారు. ప్రధాని మోడీ ఆదేశాలతో సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్న ద్వారా మన్యంలోని వనరులన్నీ అదానీ, అంబానీ వంటి పెట్టుబడిదారులకు కట్టబెట్టే యత్నంలో భాగంగానే స్పీకర్ అయ్యన్న ఇలాంటి వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. షెడ్యూల్ ఏరియాలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బంద్ ప్రభావంతో బొర్రాగుహలు, ఇతర పర్యాటక ప్రాంతాలు మూతబడ్డాయి. వాహన రాకపోకలు నిలిచిపోగా, దుకాణాలు, వ్యాపారసంస్థలు బంద్ పాటించారు. కాంగ్రెస్ నేత శెట్టి గంగాధరస్వామి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పాంగి.అప్పారావు,కొర్ర సూర్యానారాయణ, ఎంపిటిసిలు టి మెతుల,శిరగం అశోక్, తవిటినాయుడు, సర్పంచ్‌లు మజ్జి అప్పారావు, సేంబీ సన్యాసిరావు,సివేరి సన్యాసిరావు శెట్టి లక్ష్మణరావు, సిపిఎం నాయకులు సివేరి కొండలరావు, కాకర సింగులు, మామిడి కృష్ణ పాల్గొన్నారు.

రంపచోడవరం : అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ రంపచోడవరం మండలం లో విజయవంతమైంది. బంద్ నేపథ్యంలో సిఐటియు, గిరిజన సంఘాలు, అఖిలపక్ష ప్రజాసంఘాలు, సిపిఎం, వైసిపి తదితర పార్టీల నాయకులు తెల్లవారుజాము నుండి రోడ్లపై చేరుకుని తమ నిరసనను తెలియజేశారు. ఎపి ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు మాట్లాడుతూ అయ్యన్న చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమా? లేదా ప్రభుత్వ విధానమా? అనేది రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. బంద్ పిలుపు నేపథ్యంలోనే రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి స్పందించారంటే ఇన్ని రోజులు గిరిజనుల నిరసనలు రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రులకు కనబడలేదా? అని ప్రశ్నించారు. సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్ల వాణిశ్రీ, నాయకులు కంభం శాంతిరాజు పాల్గొన్నారు.

అనంతగిరి బంద్‌లో మాట్లాడుతున్న సిపిఎం జెడ్‌పిటిసి గంగరాజు

ఎల్ఐసి ఉద్యోగుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : భారతీయ జీవిత బీమా సంస్థ నర్సీపట్నం శాఖలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన చేపట్టారు. బ్రాంచ్ మేనేజర్లకు మూడు నాలుగు తరగతిల ఉద్యోగాలు నియామకం చేపట్టాలని, ఏఐఐఈఏ గుర్తింపునివ్వాలని కోరారు. అనంతరం అధ్యక్షులు కెకెపి.పడాల్, కార్యదర్శి కె.సాయిరాం ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ వినతిపత్రం అందజేశారు.

త్వరితగతిన కారిడార్ రోడ్డు నిర్మాణం

అధికారులతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రమణ

ప్రజాశక్తి- నక్కపల్లి : కారిడార్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని నర్సీపట్నం ఆర్‌డిఒ వివి రమణ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రోడ్డు నిర్మాణం పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. కాగిత జాతీయ రహదారి నుండి రూ.28 కోట్ల వ్యయంతో నాలుగు కిలోమీటర్ల మేర 10 మీటర్ల వెడల్పుతో కారిడార్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ఆర్ అండ్‌బి ఎస్ఇ సుధాకర్, ఇఇ రమేష్ కుమార్, డిఇఇ రాధాకృష్ణ, ఎఇఇ జ్ఞానేశ్వర్‌లతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు.

కేన్సర్‌పై అవగాహన అవసరం

మాట్లాడుతున్న సిడిపిఒ శ్రీగౌరి

ప్రజాశక్తి-గొలుగొండ : కేన్సర్‌పై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని సిడిపిఒ శ్రీగౌరి అన్నారు. మంగళవారం మండలంలోని ఎ.ఎల్.పురంలో కేన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగౌరి మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధిపై ఎలాంటి ఆందోళన చెందకుండా ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ మహమ్మారిని ఆదిలోనే గుర్తిస్తే, నయం చేసుకోవచ్చున్నారు. కేన్సర్ లక్షణాలపై అవగాహన కలిగి, అనుమానం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎపిఎం కరుణానిధి, సూపర్‌వైజర్ సత్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పరదేశమ్మ పండగ

ప్రజాశక్తి - రావికమతం : .మండల కేంద్రంలో పరదేశమ్మ పండగను సర్పంచ్ గంజి మోదినాయుడు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేసింది. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు